

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 28, ఆగష్టు - 2024 | 8 పేజీలు

మంచినీటి సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గాలివీడు మండలం, ఆరవీడు గ్రామం, చిన్నమండెం మండలం, కలిబండ గ్రామాలలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన బోర్లు వేశామన్నారు. రాయచోటి నియోజక వర్గంలో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ఇప్పటి వరకు దాదాపు 40 బోర్లు వేయడం జరిగిందన్నారు. గతంలో రాయచోటి ప్రాంత ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో అవసరమైన చోట బోర్లు వేయడం, మరమ్మతులకు గురైన మంచినీటి పథకాలను రిపేరు చేయించడం, పైప్ లైన్ లీకేజీలు నివారించడం వంటి కార్యక్రమాలు చేపటినట్లు తెలిపారు. దీంతో నేడు గాలివీడు, చిన్నమండెం మండలాలలో నూతన బోర్లు వేసి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

చట్టబద్ధంగా, పారదర్శకంగా ఇసుక సరఫరా..కలెక్టర్ శివశంకర్ లోతేటి

టన్ను /కి.మీ.కి రూ.9ల చొప్పున ఇసుక రవాణా చార్జీలు

అధిక చార్జీలు వసూలు చేస్తే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెం : 08562 246344కు ఫిర్యాదు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ విధానం జిల్లాలో చట్టబద్ధంగా, సజావుగా, సులభ తరంగా సాగేలా పటిష్టమైన చర్యలు చేయపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో.. జేసీ అదితి సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఇసుక రవాణా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 22వ తేదీన ఇసుక రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా రవాణా శాఖ అధికారులు, మైనింగ్ అధికారులతో.. కలిసి ఇసుక స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుని ఇంటి వరకు ఇసుకను సరఫరా చేసేందుకు రవాణా చార్జీలను నిర్ణయించినట్లు తెలిపారు. టన్ను ఇసుకను స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుల ఇంటి వరకు చేర్చేందుకు కిలో మీటరుకు రూ.9ల చొప్పున రవాణా చార్జీలను నిర్ణయించామని వివరించారు. ఇసుక పంపిణీ విధానంలో ప్రభుత్వం.. ఇసుక నిర్వహణ చార్జీలను మాత్రమే తీసుకుంటోందని, ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపడం లేదన్నారు. జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ఇసుక రవాణా చార్జీలను అతిక్రమించి అదనపు ఛార్జీలను వసూలు చేస్తే.. టోల్ ఫ్రీ నెం : 08562 246344 (జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్)కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఇసుక అందుబాటులో ఉన్న ఎర్రబల్లి (వీ.ఎన్ పల్లిమండలం) కే.వెంకటాపురం (కొండాపురం మండలం), పి అనంతపురం (కొండాపురం మండలం), జ్యోతి (సిద్దవటం మండలం), పగడాలపల్లి (పెండ్లిమర్రి మండలం) మొదలైన 5 స్టాక్ పాయింట్ల నుండి ఇసుక సరఫరా జరుగుతోందన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, ఇసుకను బ్లాక్ మార్కెట్ చేసినా ఎవరిని ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో శాండ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ విమ లమ్మ, డిటీసీ మీరా ప్రసాద్, శాండ్ స్టాక్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీ హిల్స్ పర్యాటకంగా అభివృద్ధికి వేగవంతంగా చర్యలు

ఒబెరాయ్ సంస్థ రూ.200 కోట్ల పెట్టుబడులు :కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-మదనపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. హార్సిలీ హిల్స్ లో పర్యాటకరంగ అభివృద్ధి నిమిత్తం తీసుకోవాల్సిన చర్యలపై మంగళ వారం అధికారులతో కలిసి కలెక్టర్ హార్సిలీ హిల్స్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా హార్సిలీ హిల్స్ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ హార్సిలీ హిల్స్ లో అడ్వంచర్ టూరిజం, ట్రెకింగ్, క్లాంపింగ్ అన్నిటికి అనుకూలంగా ఉంది. ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులు ఈరోజు ఇక్కడికి విచ్చేశారు. ఇక్కడ అన్ని రకాల వసతులు వారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ, సహకారం పట్ల వారు సంతృప్తి వ్యక్తపరిచారు. ఒబెరాయ్ సంస్థ బోర్డు సమావేశంలో చర్చించి రాబోయే రెండు నెలల్లో ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలనే ఆలోచనను వ్యక్తం చేశారు. ఇందుకు జిల్లా యంత్రాంగం దగ్గర ఉండి అన్ని రకాలుగా వారికి పూర్తి సహకారం అందిస్తుంది. దాదాపు రూ.200 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారు ప్రణాళికలు వేసుకొని ముందుకు వస్తున్నట్లు సంస్థ

2

డ్వాక్రా రుణాల చాటున దోపిడీ..?

రుణాలు ఇప్పించేందుకు నగదు వసూళ్ళు. చేతివాటం ప్రదర్శిస్తున్న యానిమేటర్లు ఉన్నతాధికారుల తనిఖీలు అంతంతమాత్రమే.!

విశాలాంధ్ర-గాలివీడు: బ్యాంకుల నుంచి లింకేజీ రుణాలు పొందుతున్న సమయంలో డ్వాక్రా గ్రూపు సభ్యుల నుంచి యానిమేటర్లు పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని బ్యాంకుల సిబ్బంది సైతం మామూళ్లు పుచ్చుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పొదుపు సంఘాలు నిర్వహణ చూసేయాని మేటర్లు,వెలుగు కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది ఖర్చుల పేరుతో సభ్యుల నుంచి నగదు వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అక్క చెల్లెమ్మల నుంచి లంచాలకు మారు పేరుగా ఖర్చుల రూపంలో స్వాహా చేసేస్తున్నారు.ఆ ఖర్చులు ఏమిటని,ఎందుకు అంతఖర్చులవుతాయని ఎవరూ ప్రశ్నించే సాహసం కూడాచేయడం లేదు.ఎవరైనా చేస్తే అటువంటి వారికి రుణాలురాకుండా చేస్తున్నారు.ఆ గ్రూపులోనే తగదాలు పెడుతూఫిర్యాదులు చేయిస్తూ ఆ గ్రూపులను రద్దు చేసేలా చేయడం పరిపాటైంది. ఇటువంటి పరిస్థితులను ఉదహరిస్తూ మిగిలినగ్రూపులు, సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

రూ.లక్ష రుణానికి వెయ్యి రూపాయలు....

2

పోలీస్ స్టేషన్ వద్ద మేయర్ సురేష్ బాబు నిరసన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత కొన్నేళ్లుగా కులమతాలకుఅతీతంగా కడప నగర ప్రజలు కలిసిమెలిసి జీవనం సాగిస్తుండగా గత ఎన్నికల తర్వాత కడప ఎమ్మెల్యేగా ఎన్నికైన మాధవీరెడ్డి తీరు తీవ్ర అభ్యంతకరంగా ఉందని నగర మేయర్ సురేష్‌బాబు తెలిపారు. మాధవీరెడ్డి సూచనలతో టీడీపీ శ్రేణులు మేయర్ ఇంటి ఎదుట చెత్తాచెదారాలు వేయగా మేయర్ సురేష్‌బాబు చిన్నచౌకు పోలీసుస్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనను పరిశీలిస్తే నియంత పాలన, హత్యా రాజకీయాలు కొనసాగుతున్నాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. గత 20 ఏళ్లకు పైగా తాను రాజకీయాల్లో ఉంటూ పదేళ్లుగా మేయర్‌గా, ఐదేళ్లపాటు సర్పంచుగా పనిచేశానని తెలిపారు. గత మూడు రోజుల కిందట ఎమ్మెల్యే మాధవీరెడ్డి ఏకంగా చెత్తను మేయర్‌తోపాటు కార్పొరేటర్ల ఇళ్లలో వేయాలని సూచనలు చేయడం దేనికీ సంకేతమని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పాల్పడేందుకు సమయం అవసరం లేదన్నారు. ఈ విషయంగా ఎమ్మెల్యేతోపాటు ఆ పార్టీ నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ఇందుకు చిన్నచౌకు పోలీసు అధికారులు మాట్లాడుతూ తమకు ఫిర్యాదు అందిన తర్వాత విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తేలుకాటుతో మూడో తరగతి విద్యార్థి మృతి

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం తొగురుపేట గ్రామానికి చెందిన పత్తూరు నరసయ్య, రామ సుబ్బమ్మ దంపతుల కుమారుడు పత్తూరు హేమంత్ (10) సంవత్సరాల బాలుడు కృష్ణాష్టమి పండుగ రోజు తేలుకాటుకు గురై మృతి చెందాడు. దీంతో తొగురుపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరసయ్య రామసుబ్బమ్మ దంపతులకు ఇద్దరు సంతానం కాగా మొదటి సంతానం కుమార్తె జ్యోతి ఆమెకు వివాహం అయింది. మిగిలిన ఒక్కగానొక్క కొడుకు హేమంత్ ను ఉన్నత చదువులు చదివించాలని కలలు కంటూ తమ వద్ద కూడా ఉంచుకోకుండా రాజంపేట పట్టణం మన్నూరు లో నివాసముంటున్న తన చెల్లెలు వద్ద ఉంచి మన్నూరు లోని ప్రియదర్శిని స్కూల్లో మూడవ తరగతి చదివిస్తున్నారు. కృష్ణాష్టమి పండుగ కావడంతో వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో నరసయ్య రామ సుబ్బమ్మ దంపతులు కుమారుడిని స్వగ్రామమైన తొగురు పేటకు తీసుకెళ్లారు. ఇంటిలో ఒక మూల ఉన్న మూటలను పక్కకు సర్దుతున్న సమయంలో మూటలు కింద దాగివున్న తేలును హేమంత్ తొక్కడంతో అది కాటు వేసింది. హేమంత్ ఏడవడంతో తల్లిదండ్రులు ఇద్దరు చికిత్స నిమిత్తం తేలుకాటుకు గురైన కుమారుడిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు కడప రిమ్స్ కు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున హేమంత్ మృతి చెందారు. ఒక్కగా నొక్క కొడుకుని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దాలని పట్టణంలో ఉంచి చదువు చెప్పిస్తున్న సమయంలో అకస్మాత్తుగా తేలుకాటుకు బలి కావడంతో తల్లిదండ్రులు నరసయ్య రామసుబ్బమ్మలు బోరున విలపిస్తున్నారు.

హార్సిలీ హిల్స్ పర్యాటకంగా అభివృద్ధికి వేగవంతంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మన ప్రాంతం హార్సిలీ హిల్స్‌లో చక్కగా పర్యాటకం అభివృద్ధి చెందడానికి, అలాగే అనుబంధ రంగాల ఆదాయం వృద్ధి, ఉపాధి పెరగడానికి ఇక్కడ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. మనకు హార్సిలీ హిల్స్ తో పాటు ఒక సర్క్యూట్ టూరిజం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. గుర్రం కొండ కోట, వెలిగల్లు రిజర్వాయర్, రాజంపేట తాళ్లపాక అన్నమాచార్య లను కలుపుతూ అటు తిరుపతి ఇటు బెంగళూరు ఇటుపక్క కడపను కలుపుతూ ఒక సర్క్యూట్ ఏర్పాటు చేసుకొని... పర్యాటకం అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సూచనలు చేసి... ఈ ఒబెరాయ్ గ్రూపు ద్వారా త్వరగా ఇక్కడ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగానే నేడు ఉన్నత అధికారులతో కలిసి సందర్శించినట్లు కలెక్టర్ తెలిపారు. ఒబెరాయ్ సంస్థ దశలవారీగా రూ.200 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హెలిపాడ్ సర్వీస్ పెట్టేందుకు గల అవకాశాలను కూడా వారు పరిశీలిస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తపరిచారు. తిరుపతి, బెంగళూరుకు వచ్చిన వివిఐపీలు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందనేది వారి ఆలోచన. ఇక్కడ ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంలో వారి సంస్థ ఆర్కిటెక్ట్ కూడా హార్సీ హిల్స్ కు వచ్చి పరిశీలించి వెళ్లారు. నీటి సమస్యను అధిగమించేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, టూరిజం ఆర్డి, ఒబెరాయ్ ప్రతినిధులు శంకర్, వినోద్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల చాటున దోపిడీ..?

(మొదటి పేజీ తరువాయి)

డ్వాక్రా గ్రూపుల్లోని సభ్యులు వివిధ బ్యాంకుల నుంచిరూ.లక్ష నుంచి రూ.20 లక్షలు వరకు రుణాలు పొందిన వారున్నారు.వెలుగు సిబ్బంది రూ.లక్షకు వెయ్యి చొప్పున వసూలు చేస్తున్నారు. రూ.10 లక్షలు అయితే రూ. 10 వేలు, రూ.20 లక్షలు అయితే రూ.20 వేలు చొప్పున వసూలు చేస్తున్నారు.అదేమంటే మీకు రుణం ఇప్పించాం కాబట్టి మా ఖర్చులుంటాయని వివోఏలు అంటున్నారు.

తనిఖీలు పేరుకు మాత్రమే....

గాలివీడు మాండలంలో 1065 డ్వాక్రా గ్రూపులున్నాయి. 10625 గ్రూపు సభ్యులున్నారు.ప్రస్తుతం ఈ గ్రూపులన్నీ కూడా రన్నింగ్ లో ఉన్నాయి.రన్నింగ్ ఉన్న గ్రూపులను ఎప్పటికప్పుడు యాక్టివ్ చేస్తూ రుణాలు ఇప్పిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ నడిపించేది వివోఏలు. వీరికి వేతనం రూపంలో గ్రామ సంఘాల నుంచి రూ.2 వేలు, ప్రభుత్వం నుండి రూ.8 వేలు చెల్లిస్తున్నారు.ఒక్కో వివోఏకి 30 గ్రూపులు తప్పనిసరిగా ఉన్నాయి.మండలపరిధిలో సీసీ లు,వీరిపైన ఏపీఎం తనిఖీలు చేస్తూ వివోఏల పరిధిలో గ్రూపులను చైతన్యం అవుతున్నారో లేదో పరిశీలించాలి.వీరిపై ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా స్థాయిలో ఒక అధికారి వున్నారు.జిల్లా స్థాయిలో తనిఖీలకు వచ్చిన దాఖలాలు అస్సలు లేవు.గతంలో ఒకరిద్దరు వచ్చినా వారు చెప్పింది విని సంతకాలు చేసివెళ్లిపోవడమే.

ఫిర్యాదిస్తే చర్యలు తీసుకుంటాం... పెద్దరెడ్డయ్య,ఏపీఎం,గాలివీడు.

బ్యాంకుల లింకేజీ రుణాలకు సంబంధించి డ్వాక్రా గ్రూపుల్లో ఎవ్వరైనా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉంటే బాధితులు లిఖితపూర్వకంగా లేదా మౌఖికంగా ఫిర్యాదు చేస్తే ఉన్నతాధి కారులకు తెలియజేసి విచారణ నిర్వహించి తప్పకుండా వారిని తొలగిస్తాం.అయితే ఇప్పటి వరకు ఎవరూ ఫిర్యాదులు చేయలేదు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని కేకే కళ్యాణ మండపంలో కుంటలమందరకు చెందిన బాల్ రెడ్డి,కుమారుడు దుర్గాప్రసాద్ రెడ్డి, రెడ్డి రోహిణిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,ఆశీర్వదించారు. వీరితో పాటు యర్రపరెడ్డి ఆనందరెడ్డి మోహన్ రెడ్డి భగీరథ రెడ్డి రెహమాన్ ఖాన్,బాబురెడ్డి,అజయ్ రెడ్డి, ఆదాంలతో పాటు నాయకులు కార్యకర్తలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సన్నపురెడ్డికి కేతు స్మారక జీవితసాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-కడప : ప్రముఖ కథా నవలా రచయిత సన్నపురెడ్డి వెంకట్రామి రెడ్డికి, 2024 కేతు విశ్వనాథరెడ్డి జీవితసాఫల్య పురస్కారం యివ్వనున్నామని, కవిత విద్యా సాంస్కృతిక సేవా అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి తెలిపారు. ఈనెల 29 న తెలుగుభాషా దినోత్సవ సందర్భంగా, మంగళవారం ఉదయం ఆయన స్వగృహంలో సమావేశమైన కమిటీ జిల్లాలో పలు రచయితల పేర్లను పరిశీలించి సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి పేరును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సన్నపురెడ్డి కథలు, నవలలు ఆటా, తానా బహుమతులతో పాటు, పలు పత్రికల బహుమతులను పొందాయి. ఆయన అనేక సాహిత్య సంస్థల నుండి పలు అవార్డులు అందుకున్నారు. విద్య సాహిత్యరంగాలలో విద్వత్తు వున్న కేతు విశ్వనాథరెడ్డిపై తనకు అపార గౌరవ ప్రపత్తులున్నాయని, గత యేడాది ఆయన చనిపోయిన వెంటనే కేతు గారి స్మారకం జీవితసాఫల్య పురస్కారం ఇస్తానని ప్రకటించినట్లు పిచ్చయ్యచౌదరి అన్నారు. గత యేడాది షేక్ హుసేన్ సత్యాగ్నికి ఈ పురస్కారం యిచ్చామని, ఈ యేడాది సన్నపురెడ్డికి యివ్వబోతు న్నామని ఆయన తెలిపారు. ఈ యేడాది నవంబర్‌లో ఈ పురస్కార ప్రదానసభ కడప నగరంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కథారచయిత పాలగిరి విశ్వప్రసాద్, దుర్గాకుమారి తదితరులు పాల్గొన్నారు.

చీనీ వ్యాపారుల సిండికేట్‌ను అరికట్టకపోతే ప్రత్యక్ష ఉద్యమం

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: చీనీ వ్యాపారుల సిండికేట్‌ను అరికట్టపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమానికి దిగుతామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. పులివెందుల వ్యవసాయ మార్కెట్‌లోని చీనీ కాయల క్రయ, విక్రయాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల కనీసం అవసరాలు, సౌకర్యాలు తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలంపాట నిర్వహిస్తున్న వ్యాపారస్తులు బయట నుంచి వేలంపాట ఎవరిని వెయ్యకుండా అడ్డుకుంటున్నారని వ్యాపారస్తులంతా సిండికేట్ గా చేరి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని ధ్వజమెత్తారు. మార్కెట్ మొదలైనప్పుడు సూటు లేదు గేటు లేదని ప్రచారం చేసి ఇప్పుడు లక్షకు 8000 రూపాయల కమిషన్ ను రైతుల నుంచి వసూలు చేస్తుండటం అన్యాయమన్నారు. లక్షకు 700 రూపాయలు మార్కెట్ కమిటీ వసూలు చేస్తుందని దీని ద్వారా రైతులను దోచుకుంటున్నారని వ్యాపారులపై విరుచుకుపడ్డారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్కు వచ్చే రైతులకు మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని రైతులకు విశ్రాంతి గదులు భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వే బ్రిడ్జిని సరిగా నిర్వహించడం లేదని తద్వారా రైతులు మార్కెట్కు దూరంగా ఉన్న వే బ్రిడ్జిల కోసం వెళ్లవలసి వస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరగాల్సిన వేలంపాట వ్యాపారస్తుల నిర్వహిస్తున్నారని దీని ద్వారా రైతులు చాలా నష్టపోతున్నారని తక్షణమే మార్కెట్ కమిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని అలా లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగా సురేష్, జిల్లా సమితి సభ్యులు శివ శంకర్, అకిరా తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్కో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం శిబిరం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం గ్రీన్కోఫౌండేషన్ ఆ సంస్థ బాధితులు వేణు ప్రసాద్.రామ్ రావు ఆధ్వర్యం లో ఉచిత వైద్యం కంటి శిబిరం ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు. వైద్య శిబిరంలో వైద్యులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు ఈశిబిరంలో హాజరై వైద్యుల సూచనల మేరకు సరైన మందుబిల్లలను సరైన క్రమంలో వాడాలని ఆయన తెలిపారు. వైద్య శిబిరంకు విశిష్టత స్పందన లభించింది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓపి.800 పైగా రోగులు కు మందులు కళ్లజోడులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్కో ఫౌండేషన్ ఏర్పాటు చేసిన వైద్యులు సిబ్బంది స్థానిక రోగులు తదితరులు పాల్గొన్నారు.

23 లీటర్లు నాటు సారా స్వాధీనం :ఇరువురు అరెస్ట్

విశాలాంధ్ర-సుండుపల్లి : నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న బుక్కే నాగార్జున నాయక్, బుక్కే ఉదయ్ కుమార్ నాయక్ ఇరువురు గత కొంత కాలంగా నాటు సారా తయారు చేసి చుట్టుపక్కల విక్రయిస్తూ ఉన్నారు. జిల్లెలమంద పెద్ద తాండ కె.వి పల్లె మండలం.మంగళవారం సారాను విక్రయించడానికి బూడిదేటిపల్లి క్రాస్ పెదినేని కాలువ పంచాయతీ వద్ద ఉన్నారు. ఎస్సై శ్రీనివాసులతోపాటు సిబ్బంది ఏఎస్ఐ రమణ హెచ్ సి బి డి నాయక్ పీసీలు మోహన్ ప్రవీణ్ రాజు, హెచ్.జి లు శివయ్య, వెంకటేష్ లు వీరిని అరెస్ట్ చేసి 23 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని వారి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

నీటి సమస్యను సొంత నిధులతో పరిష్కరించిన డాక్టర్ శ్రీనివాసులు గౌడ్

విశాలాంధ్ర- రామాపురం : రామాపురంలో నీటి సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుండగా డాక్టర్ శ్రీనివాసరావు గౌడ్ తన సొంత నిధులతో బోరు వేయడానికి ముందుకు వచ్చారు. మంగళవారం టిడిపి నాయకులు అంజనా రెడ్డి అయోధ్య పురం పట్టాభి రెడ్డి దేరంగుల శ్రీనివాసులు చిలేకంపల్లి శివారెడ్డి శివ శంకర్ రెడ్డి లు బోర్ బండికి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చప్పిడి రామ్మోహన్ చప్పిడి వెంకటేష్ చప్పిడి కృష్ణమూర్తి గంగిరెడ్డి వెంకటేశు రామాపురం తెలుగుదేశం కార్యకర్తలు హాజరయ్యారు.

మైనర్ బాలికను మోసంచేసిన యువకుడిపై కేసు

విశాలాంధ్ర-సుండుపల్లి :మండల కేంద్రానికి సమీపంలోని ఎగువ ఈడిగపల్లె కు చెందిన ఓ యువతి ఫిర్యాదు మేరకు సుండుపల్లి ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.వివరాల్లోకెళ్తే వీరబల్లి కు చెందిన ఓ యువకుడు యువతని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

బాలుర ఛాత్రాలయంలో అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక బాలుర ఛాత్రాలయంలో కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను కమలాపురం వైసిపిరాష్ట్ర మాజీ ఆర్టికల్చర్ సలహాదారుడు ప్రసాద్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి అల్పాహారం కార్యక్రమాన్ని ఛాత్రాలయం విద్యార్థుల ఏర్పాటు చేశారు అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మహమ్మద్ సాదిక్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి బిసి డైరెక్టర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పూర్తి చేయండి..కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఫిర్యాదులు అందిన వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు మంగళవారం కమిషనర్ వై.ఓ.నందన్ కడప నగరంలో వివిధ ప్రాంతాలపై సవివరమైన మార్నింగ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయన ఇందిరానగర్, బి ఎస్ తండా, పుట్లంపల్లి, ఓల్డ్ బస్టాండ్, 2 వ గాంధీ బొమ్మ, పాలెంపల్లి, మరియు ఈనాడు ఆఫీస్ వద్ద గౌరీ శంకర్ లేఔట్ లను శానిటేషన్, ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇందిరానగర్ ఎంట్రన్స్ వద్ద ఉన్న బోర్డుకి కొత్తగా పెయింటింగ్ వేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. డ్రైన్స్ క్లీనింగ్: అందుబాటులో ఉన్న డ్రైన్స్ ను గ్యాంగ్ వర్క్ తో క్లీన్ చేయించాలని కలుపు మొక్కలను తొలగించాలన్నారు. మసీద్ స్ట్రీట్ గంగిరెడ్డుల కాలనీలో డ్రైన్స్ ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ముస్లిం స్మశాన వాటిక వద్ద బోర్ లీకేజ్ ను వెంటనే అరికట్టాలని సూచించారు. పైపులైన్ లీకేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. బలిజపల్లి బోర్: బోర్ ఏర్పాటుకు పనులు ప్రారంభించాలని సూచించారు.

అనాథరైజ్డ్ లేఔట్: అక్రమ కట్టడాలకు ఏమీ అప్రూవల్స్ ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత విభాగాలకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులతో పాటు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ఐ.టిడిపి పనితీరు ప్రశంసనీయం - చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగు దేశం పార్టీ ఎన్డీఏ కూటమి అధికారం చేజిక్కించుకోవడంలో ఐటీడీపీ విభాగం పనితీరు ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు.ఐ.టిడిపి భాగంలో సమర్థవంతంగా పనిచేసిన వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసా పత్రాలను ప్రకటించగా వాటిని స్వయంగా వారికి చమర్తి జగన్ మోహన్ రాజు అందించారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఏ విభాగంలోనైనా సమర్థవంతంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు,గౌరవం ఉంటుందన్నారు.ముఖ్యంగా టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి ఐటీడీపీ విభాగం క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు.అంతకుముందు చమర్తి జగన్ మోహన్ రాజుకి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించిన ఐటీడీపీ సభ్యులు.ఈసందర్భంగా ప్రశంస పత్రాలు అందుకున్న సూర్య ప్రకాష్,గడికోట చంగల్ రాయుడు,సందీప్ చౌదరి,దినేష్ చౌదరి,కటారి శివభరత్ మాట్లాడుతూ నిరంతరం తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మన టిడిపి ఆప్ ద్వారా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు, తమ శ్రమకు లభించిన ప్రతిఫలమే ఈ ప్రశంసా పత్రం అన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పని చేసే తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తామని వారు స్పష్టం చేశారు.

ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్సిపి కడప ఎంపీ అవినాష్ రెడ్డి 40 పుట్టినరోజు వేడుకలు మంగళవారం కడప నగరంలోని పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో పులివెందుల నియోజకవర్గం సర్పంచ్ల అధ్యక్షులు కుమారునికాల్వ పంచాయతీ ప్రెసిడెంట్ వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిరాశ్రయులకు దొంతరలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా అయన మీడియాతో మాట్లాడుతూ మానాయకుడు చిన్న వయస్సులోనే మూడు సార్లు ఎంపీ గా గెలిచి కడప జిల్లా ప్రజల మన్ననలను పొందిన నాయుకులు అని కొనియాడారు. ఆయన ఇలాగే మరి ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు సామ్సన్, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు షఫీ, నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు పక్కాగా రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు.జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఫ్రీ హెూల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియ అంశంపై మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫ్రీ హెూల్డ్ చేసిన భూములు ఎన్ని ఎకరాలు, పరిశీలన పూర్తి చేసినవి ఎన్ని, వాటిలో అనుమతించినవి, తిరస్కరించినవి ఎన్ని, అనుమతించిన వాటికి నిబంధనల మేరకు పరిశీలన పూర్తి చేశారా, తిరస్కరిస్తే వాటికి గల కారణాలు సహేతుకంగా ఉన్నాయా, ప్రభుత్వ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి తదితర అంశాలలో తాసిల్దారు, ఆర్ఐ, వీఆర్ఓ, మండల సర్వేయర్లను వివరాలు అడిగి తెలుసుకుని అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాయచోటి- కడప హైవే పక్కన నీలకంఠరావుపేట లో 110 ఎకరాలు, గువ్వల చెరువులో 45 ఎకరాలు ఫ్రీ హెూల్డ్ చేసిన భూములు ఉన్నాయని, మొత్తం వందశాతం పరిశీలన పూర్తి చేశామని, మండలానికి మొత్తంగా 75 శాతం పరిశీలన పూర్తి చేసినట్లు ఇంచార్జ్ తాసిల్దారు కలెక్టర్కు వివరించారు. అలాగే లక్కిరెడ్డిపల్లె గ్రామంలో 487.71 ఎకరాలు ఫ్రీ హెూల్డ్ భూములున్నాయని, మొత్తం వందశాతం పరిశీలన పూర్తి చేశామని, లక్కిరెడ్డి పల్లె మండలానికి మొత్తంగా 89.24శాతం పరిశీలన పూర్తి చేసినట్లు తాసిల్దారు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా ఫ్రీ హెూల్డ్ చేయబడిన లబ్ధిదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలను పటిష్ఠంగా అమలు చేసి మిగిలిన ఫ్రీ హెూల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎమ్మార్వో లక్ష్మి ప్రసన్న, ఆయా మండలాల ఆర్ఐలు, మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

అవినాష్‌రెడ్డికి రవీంద్రనాధ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కడప నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా అధ్యక్షులు రవీంద్రనాధ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, నరేన్ రామాంజులరెడ్డి లు పాల్గొని ఇందులో భాగంగా నగరంలోని పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ నాయకులు ఐస్‌క్రీమ్ రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డి 35 అడుగుల భారీ కటౌట్ ను కోటిరెడ్డి సర్కిల్ లో ఏర్పాటు చేసి అభిమానం చాటుకున్నారు. ఈ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఒకవైపు ప్రజలకు విశేష సేవలు అందిస్తూనే మరోవైపు జిల్లాలో పార్టీ అభ్యున్నతికి చేస్తున్న మరువలేమన్నారు. ఎంపీగా కడప నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రజల విశేష ఆదరాభిమానాలు పొందుతున్న అవినాష్‌రెడ్డి రాబోయే కాలంలో తన సేవలను మరింత విస్తృతం చేయాలని, కోరారు వైసీపీ నేత మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, పార్టీ నేతలు అహ్మద్‌బాష, నరేన్ రామాంజులరెడ్డి, పులి సునీల్‌కుమార్‌తో పాటు పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైనేజ్ కాలవకు మరమ్మత్తులు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ దగ్గర గత కొంతకాలంగా సమస్య వలయంగా ఉన్న డ్రైనేజీ సమస్యను సుండుపల్లి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సొంత నిధులతో మరమ్మత్తులు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన డ్రైనేజీ సమస్యను అప్పుడున్న నాయకులు పట్టించుకోకపో వడంతో జనసేన నాయకులు చొరవ తీసుకొని తాత్కాలిక మరమ్మతులు చేయించామని అలాగే కొద్ది రోజుల్లో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఒంటేరు రాజగోపాల్, ఓబులేసు,మచ్చ లక్ష్మీనారాయణ, వెంకటరమణ, సుగుణమ్మ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు బ్రెడ్లు,పండ్లు పంపణీ

విశాలాంధ్ర -ముద్దనూరు : మండలంలోని స్థానిక యేసు కరుణాలయంలో కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి,అనాధలకు బ్రెడ్లు,పండ్లు పంపణీ చేసిన వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న అవినాష్ రెడ్డికి ఆ భగంతుడు నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో,సుఖసంతో షాలతో ఉండాలని, ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలోపరమేశ్వరరెడ్డి,నాగమనాయుడు,పుల్లయ్య,కుడాలయ్య,వెంకట్ ఆర్ట్స్,వాసు,నాగేంద్ర,కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181 అనే అంశాలపై నిర్వహించిన వ్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశామని జమ్మలమడుగు ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్.రాజేశ్వరి దేవి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలంలోని గూడెంచెరువు గ్రామంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి దేవి మాట్లాడుతూ 1098 గురించి వివరించి వివరించామన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులు ఎం. సోఫియా, టి.నారాయణమ్మ, ఆర్. అనూషలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ జి. ఏంజిల్ ప్రణీత , ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, సచివాలయ సిబ్బంది వి.వరలక్ష్మి, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్‌తో తీవ్ర నష్టం - పోలీసులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పలుచోట్ల వాహనాలు నడుపుతున్న 18 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను 30 మంది వరకు పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వాహనాలతో సహా స్టేషన్‌కు తీసుకొచ్చారు. సాయంత్రం వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మొదటిసారి కాబట్టి కౌన్సిలింగ్‌తో వదిలి పెడుతున్నామని, మళ్లీదొరికితే కేసులు పెడతామని సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి తల్లిదండ్రులను హెచ్చ రించారు.

ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీల కంట్రా రావుపేట.గువ్వల చెరువు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఫ్రీ హెూల్డ్ భూములను అన్నమయ్య జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 70 శాతం ఫ్రీ ఓల్డ్ భూములను పరిశీలించమన్నారు. మిగిలిన వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఫ్రీ హెూల్డ్ భూములు వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలని తాసిల్దార్ రామాంజనేయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామాంజనేయులు. ఆర్ ఐ.వీ ఆర్వోలు ఫాతిమా నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర - బద్వేలు : మున్సిపాలిటీ పరిదిలోని మేజర్ మీడియం, మైనర్ డ్రెయిన్‌లను పూడిక తీయవలిసినదిగా తెలియచేసారు. ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిదిలో వున్న మేజర్ డ్రెయిన్‌ల పూడిక తీయుటకు 7 ఎస్టిమేట్లు తయారు చేశారు. ఈ 7 ఈస్టిమేట్లు సంబంధించి వివిధ కాంట్రాక్టర్లుకు నామినేషన్ పద్ధతిన మున్సిపల్ కౌన్సిల్ లోబడి వర్క్ ఆర్డర్‌కు ఇవ్వడం జరిగినది. ఇందుకు గాను ప్రతి రోడ్డులో పూడిక తీసి వెంటనే ఆ మట్టిని తరలించమని రోడ్ పైన ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏ రోజుకు ఆ రోజు ఆ మట్టిని ట్రాక్టర్‌ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించమని కమీషనర్ వారికి ఆదేశించారు..

పొలంబడిని సందర్శించిన జెడిఎ చంద్రనాయక్

విశాలాంధ్ర - సుందుపల్లె : మండలం పరిధిలోని మడితాడు పంచాయతీ మడితాడు 2 ఆర్. ఎస్. కె లో ఇండి గ్యాప్ పొలంబడి వేరుశనగ పంటలో నిర్వహించారు. ఇందులో భాగంగా వేరుశనగ పంటలో రైతులు ఆచరించవలసిన, అనుసరించవలసిన పద్ధతుల గురించి తెలియజేశారు. ముఖ్యంగా వేరుశనగలో విత్తన మోతాదు, విత్తన శుద్ధి, మొలకశాతం, ఎర, కంచె, అంతర పంటల ఆవశ్యకత గురించి రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా,టెక్నికల్ , రమేష్ రాజు, పొలంబడి రైతులు, గ్రామ రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక మున్సిపల్ కార్యా లయంలో మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ రివ్యూ మీటింగ్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమినేటర్స్ సెక్రటేరిలు హౌసింగ్ కాంట్రాక్టర్లు తో జరిగిన సమావేశంలో హౌసింగ్ కి సంబంధించిన లబ్ధిదారులందరూ డిసెంబర్ 6వ తేదీకి హౌసింగ్ బిల్లులు లాప్స్ అవుతాయని నవంబర్ ఆఖరి కల్లా లబ్ధిదారుడు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు యామినేటర్స్ సెక్రటరీ లబ్ధిదారులకి తెలియజేసి త్వరగా పూర్తి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే మాధవిరెడ్డి రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలి :వైసీపీ కార్పొరేటర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి రెచ్చగొట్టే ధోరణి వ్యవహరిస్తూ గొడవలు సృష్టించడం తగదని నగర పాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లు తెలిపారు. మంగళవారం కడప నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మేయర్ ఇంటిపై ఎమ్మెల్యే కావాలని చెత్త వేసేలా రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కడపలో ఎక్కడా చెత్త సేకరణ ఆపలేదని, సేకరణ చేయవద్దని మేయర్ చెప్పలేదన్నారు. అనవసరంగా కడపలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి లేని గొడవలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న కడపలో ఎమ్మెల్యే రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అసలు ఎక్కడైనా చెత్త సేకరణ చేయలేదు అని ప్రజలు ఫిర్యాదు చేశారా అని వారు ప్రశ్నించారు. నిజంగా ఎవరైనా ఫిర్యాదు చేసి ఉంటే వైసీపీ కార్పొరేటర్లు మొత్తం ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పేందుకు సిద్ధమన్నారు. 2019 ముందు కడపలో ఎక్కడ చూసినా చెత్త వల్ల ప్రజలు ఇబ్బంది పడేవాళ్లని, సీఎంగా వైఎస్ జగన్ గెలిచాక క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) ద్వారా నామమాత్రపు పన్నులను వసూలు చేశారన్నారు. ఎక్కడా చెత్త సేకరణకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు సేకరణ జరిపామని, మురికివాడల్లో 40 రూపాయలు, కమర్షియల్ దుకాణాలకు 90 రూపాయలను సేకరించేలా తీర్మానం చేశామన్నారు. చంద్రబాబు సిఎం అయ్యాక చెత్త పన్ను వసూలు చేయదని చెప్పారేగానీ ఎటువంటి జీవో ఇవ్వలేదన్నారు. చెత్త సేకరణ విషయంలో టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి రెచ్చగొట్టేలా ప్రజల్ని ప్రభావితం చేస్తున్నారని, 2026 మార్చ్ వరకు మా పాలక మండలి ఉన్న కాలం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి వీధిలో చెత్త సేకరణ చేస్తామన్నారు. 1.08 కోట్ల రూపాయలు నెలకు ఒక్కో చెత్త సేకరణ ఆటోకు ఖర్చు చేశామని, విషయాలు తెలుసుకుని ఎమ్మెల్యే మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు చమర్తి భరోసా

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణంలోని పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ ఉద్యోగులు కలిసి తమ సమస్యలను ఆయనకు తెలియజేశారు. ఈసందర్భంగా రాజంపేట నుండి పుణ్యక్షేత్రాలకు, రాజధానికి ప్రజలకు అనువైన సమయాలలో బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకోవాలని,అలాగే గతంలో మాదిరి ఆర్టీసీ ఉద్యోగులకు డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉందని, ఎల్లప్పుడూ ఉద్యోగుల భరోసా కోసం వారికి అన్ని విధాల అండగా ఉండేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ముందుంటానని ఆయన వారికి హామీ ఇచ్చారు. అంతకుముందు ఆర్టీసీ ఉద్యోగులు చమర్తి జగన్ మోహన్ రాజుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవి నరసయ్య,జోనల్ కమిటీ మెంబర్ ఎం రమణయ్య,జిల్లా కార్యదర్శి బీ.సీ శేఖర్,డిపో కార్యదర్శి కే. మౌలా, అధ్యక్షులు సుబ్బయ్య, ఉద్యోగులు చంద్ర, భాషా,బాలాజీ, పుల్లయ్య,మోహన్,ఎస్కే వలి, మురళీ, కృష్ణయ్య,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంట నిర్వహణపై రైతులకు ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం లోని గ్రామీణ వితానోత్పత్తి పథకం కింద విత్తనాలు ఇచ్చిన రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం రైతు శిక్షణ కేంద్రం కడప జిల్లా కేంద్రం, స్థానిక మండల వ్యవసాయ అధికారి కలిసి వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగ నారు మడులు, నాటు వేయడంలో మెలకువలు గురించి క్షేత్ర సందర్శన చేశారు.తరవాత శిక్షన్న కార్యక్రమములో భాగంగా నారు మడిలో ఒక వారం రోజులకు ముందు కార్బోఫ్యూరాన్ గుళికలను చల్లాలి , నాట్లను తక్కువ నీటిలో పై పైనా వేసి 2 లేడ 4 కుదుర్లకు చదరపు మీటరు కు 44 కుదుర్లు ఉండేలా చూడాలి. నారు కొనలను తుంచి నాటడం వలన కాండం తొలుచు పురుగు అరికట్టవచ్చు రమణారెడ్డి , డిడిఎ, ఎఫ్‌టిసి మాట్లాడుతు రైతులు ఎరువులను భూసార పరీక్షలకు అనుగుణంగా వేయాలి. ఏడీఏ మైదుకూరు కృష్ణమూర్తి మాట్లడుతూ, వితనోత్పత్తి వల్ల రైతులు విత్తనాలు కు వలస వెళ్లకుండా తన సొంత పొలంలోనే రైతులు నేరుగ తాయారు చేసుకోవచ్చని తెలియజేశారు. బాల కృష్ణ కెవికె సైంటిస్ట్ మాట్లడుతూ వరిలో వచ్చే చీడ పీడల గురించి వివరించారు. వ్యవసాయ అధికారి ప్రసన్న మాట్లాడుతూ ఇ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమైం దన్నారు. ఈ-పంట ద్వారా చేసుకొని రాబోయే కాలం లో పంటల బీమా, పంట నష్టాలను అధికమించటానికి ఈ-పంట ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమంలో ఏ ఓ నాగభూషణ్ ఎఫ్ టి సి ఆర్. బేబీ, ఎస్. దేవిప్రియ, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

సంజీవరాయుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయానికి ఎదురుగా ఉన్న సంజీవరాయుడుకి మంగళవారం టీటీడీ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పట్టువస్త్రాలు, గజమాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం అనుమతిచ్చి తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

అక్రమ అడ్మిషన్లు చేసే డిగ్రీ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కడప వైవీయూ : జిల్లాలో ప్రవేట్ డిగ్రీ కళాశాలలో అక్రమ అడ్మిషన్లు చేసుకుంటు విద్యార్థులను మోసగిస్తున్న కళాశాలల గుర్తింపు వెంటనే రద్దు చేయాలి అని యోగి వేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు లు మాట్లాడుతూ జిల్లాలో రెట్టింపు స్థాయిలో ఫీజుల వసూలు చేస్తున్నా ,ప్రస్తుతం ఏడాదికి రెండుసార్లు పరీక్షలు రాయాల్సి వస్తోందన్నారు. వీటికోసం చెల్లించాల్సిన ఫీజులు కోర్సును బట్టి కొన్ని ప్రైవేటు కళాశాలలు మాత్రం రెట్టింపు కంటే ఎక్కువగా ఫీజులు వసూలు చేస్తూన్నాయి అని విద్యార్థులను దోచుకుంటున్నాయన్నారు. కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రవేశాల సమయంలో అన్నీ ఉచితమే అని చెప్పిన యాజమాన్యాలు తరువాత ల్యాబ్ ఫీజు, ప్రాక్టికల్ రికార్డు ఫీజు, ట్రావెలింగ్ ఫీజు, స్కాలర్‌షిప్ రెన్యూవల్ ఫీజు, టీసీ ఫీజులంటూ ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు.ఈ నేపథ్యంలో ఇకనైనా యూనివర్సిటీ అధికారులు, ఉన్నత విద్యామండలి అధికారులు స్పందించి ఇటువంటి కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తా

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ మండల అభివృద్ధి అధికారి బద్వేల్ ఖజానా శాఖ అధికారి వెంకటసుబ్బయ్య హాజరై ప్రసంగించారు. పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి అధ్యక్షుడు జరిగిన సభలో వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పట్ల ఎవరైనా ఆఫీస్ కి వస్తే వారి సమస్యలను వెంటనే పరిశీలిస్తామని ఎస్‌టిఓ అన్నారు. అధ్యక్షులు మీనాక్షి రెడ్డి మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులు సేవాభావంతో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు సంఘ కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న సంఘ సలహాదారు గడి పుల్లమ్మ రాజు అసోసియేట్ అధ్యక్షులు గంజిగుంట పుల్లయ్య చౌదరి పాల్గొని ప్రసంగించారు. సంఘ భవనానికి వివరాలు ఇచ్చిన వారికి సన్మాన కార్యక్రమం జరిగినది సంఘ కార్యవర్గ సభ్యులు ముల్లపాటి పిచ్చయ్య శ్రీరాములు ప్రసాద్ ఆనందరావు సుబ్బరాయుడు చిన్న రాయుడు మహబూబ్ బాషా రామసుబ్బయ్య రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం కార్యదర్శిగా అనిల్ కుమార్



విశాలాంధ్ర - సుందుపల్లె : ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల సురేష్ బాబు నాపై నమ్మకం ఉంచి ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నన్ను నియమించిన అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 42 ప్రకారం ప్రతి మెడికల్ స్టోర్లో ఫార్మసిస్ట్ తప్పని సరిగా అమలుచ్చేయాలి,అనర్హులు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండ షెడ్యూల్ డగ్స్ విచ్చలవిడిగా ఇవ్వకూడదన్నారు,ఆలగే పీసీఐ ఎలక్షన్స్ జరక్కపొగా 13000 వేల పైచిలుగుపెండింగులోవున్న రెన్యూవల్స్ త్వరగా రెన్యూవల్ కోసం ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 19 ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు జరగాల్సిన ఎలక్షన్స్ జరిపించాలన్నారు.

సమస్యలను పరిష్కరించండి.. నగర కమిషనర్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక కమలాపురం నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి జి నాగేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి కమలాపురం నగరంలోని ప్రధానంగా పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశాలపై కమిషనర్ దండు రాముడుకి పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ నగర పంచాయతీ మున్సిపాలిటీ అయినప్పటినుండి కమలాపురం నగర పంచాయతీల అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పలు వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా నిర్మించకపోవడంతో వర్షపు నీరు మురికి నీరు ఎక్కువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో పలు వార్డులలో సరైన సిసి రోడ్లు లేకపోవడం చాలా దారుణం ఉన్నారు. కమలాపురం నగర పంచాయతీలోని నూటికి 80 శాతం మంది వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనులు లేక మరోవైపు సరైన ఉపాధి లేక ఆటో వాహనం లో కడప ప్రొద్దుటూరు కొండాపురం ఎర్రగుంట్ల తదితర గ్రామాలలో వలస కూలీలుగా పోతున్నారని ఆయన తెలిపారు. నగర పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని ఆయన తెలిపారు. కమలాపురం నగర పంచాయతీలోని పరిస్థితులను చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయన కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదల సమీకరించి ఉద్యమానికి సమానత్వం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలోగంగయ్య. నారాయణ.సుబయ్య.రాయప్ప.వెంకటేష్.డమయ్య భాష రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు జావా కోర్స్

విశాలాంధ్ర-రాయచోటి :ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఇంజనీరింగ్ విద్యార్థులకు జావా కోర్స్ ఎంతగానో దోహదపడుతుందని ముఖ్య రిసోర్స్ పర్సన్ వి.కృష్ణవేణి తెలిపారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ కెరియర్ డెవలప్‌మెంట్‌లో జావా ప్రాముఖ్యత అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగావి.కృష్ణవేణి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అంశంపై పట్టు సాధించిన వారికి సుస్థిరమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సు చదువుతున్న సమయంలోనే ఉద్యోగావకాశాలను అందుకోవడానికి ఇలాంటి వర్క్‌షాపులు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.హాజరైన విద్యార్థిని విద్యార్థులు జావా ప్రోగ్రామింగ్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సుభహాన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీం స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమును తీసుకురావడాన్ని ఉద్యోగులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కలసి ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు వారి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూ సి పీ ఎస్ రద్దుచేసి, ఉద్యోగులు జీతం నుంచి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఉండేటువంటి పెన్షన్ మాత్రమే అనగా పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని ఉద్యోగులు కోరుకుంటుంటే, కేంద్ర ప్రభుత్వ మాత్రం ఉద్యోగుల జీతం నుంచి కాంట్రిబ్యూషన్10 శాతం, కేంద్ర ప్రభుత్వం నుంచి 18.5% శాతం ఉద్యోగుల ప్రాన్ అకౌంట్ నందు వేస్తామని చెప్పడం ఉద్యోగులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల జీతం నుంచి కోత లేకుండా ఉండేటువంటి పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్సీ చొరవ చూపాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డిని కలిసిన వారిలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర జిల్లా కార్యదర్శి బి చంద్రశేఖర్ ఉన్నారు.



న్యూఅంబేద్కర్ గురుకుల పాఠశాలలో రూ.21,17 కోట్లు

భవనానికి మోక్షం ఎన్నాడో..కొత్త భవనంలేకి వెళ్లని వైనం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని తోట్లపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ కేటాయించిన నా బర్డ్ నిధులు కోట్లాది21,17 లక్షల రూపాయలతో ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ న్యూ గురుకుల పాఠశాలను విశ్రాంతి భవనాలతో తరగతి గదులు ప్రత్యేక వసతులను ఏర్పాట్లు ఏర్పాటుచేసిన భవనంలో మట్టి సదరం చేసి విద్యార్థులకు మంచిగా వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు ఈ విషయంపై అడగగా ను ఏర్పాట్లు చేస్తున్నామని కానీ ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చు చేసిన విద్యార్థులకు మాత్రం కొండ పెచ్చులు రాళ్లు ఉండడంతో విద్యార్థులు కొంత ఇబ్బందులు కలుగుతున్నాయి. మట్టి ఏర్పాటు చేసి ఆ ప్రదేశమంతా చదరంగా ఉండే విధంగా చూడాలని వంట రూముల వద్ద వర్షాలు కురిసే వర్షం నీదంతా అక్కడే ఉండే విధంగా ఉంటాయని కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్రయోజనం లేదు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవని విద్యార్థులు అక్కడ వెళ్లేందుకు సిద్ధంగా లేరని ఇంకా పనులు జరిగేటి ఉన్నాయని ఎలక్ట్రికల్ పనులు వాటర్ పనులు తో పాటు సిబ్బంది కొరత ఉందని 20 మంది ఉపాధ్యాయుల పోస్టులు,ఒక ప్రిన్సిపాల్ అటెండర్ వాచ్మెన్లు అవసరం వుంది. ఈ సమస్యలపై జిల్లా అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని స్థానిక ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి తెలిపారు. త్వరలో ప్రజాప్రతినిధులతో మాట్లాడి పాఠశాలకు కొంత నిధులుని కావాలని ఇంకా పాఠశాలకు మైదానంలో గ్రావెల్ మట్టి తోలిస్తామన్నారు. గురుకుల పాఠశాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్రయోజనం లేదని..అధికారులు దృష్టి పెట్టి విద్యార్థులు ఏర్పాటుచేసిన ఈ న్యూ గురుకుల పాఠశాలను నోచుకుండే విధంగా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

చెట్లను నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుదాం

(కేడీపీ ఫోటో 25)

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేలు పట్టణంలోని మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, అసోషియేట్ అధ్యక్షులు పెదిరెడ్డి సతీష్ రెడ్డి సహకారంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే 50 కానుగ చెట్లను, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వి.జె.పద్మశ్రీ,జూనియర్ అడిషనల్ సివిల్ జడ్జి బి.గాయత్రి నాటారు. ఈ సందర్భంగా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వై.జె పద్మశ్రీ మాట్లాడుతూ చెట్లు మానవాళి ప్రగతికి మెట్లు,చెట్లు ప్రతి ప్రాణికి ప్రాణవాయువును,నీడను,ఫలాలను ఇస్తాయి, చెట్లను నరకడం మహా పాపం,చెట్లను నరికే వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బి.గాయత్రి మాట్లాడుతూ చెట్లలోకెల్లా కానుగ చెట్టు గొప్ప ఔషధ గుణాలు కలిగినదని ఎన్నో ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులను నయము చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పి.వి.యన్ ప్రసాద్, బద్వేలు బార్ కౌన్సిల్ అధ్యక్షులు దేవిరెడ్డి బ్రహ్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆర్.ఆర్ వర్మ,ఉపాధ్యక్షులు డి.వి.యన్ కృష్ణ,ప్రదీప్ కుమార్,చంద్ర ఓబుల్ రెడ్డి ఇతర అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది,పట్టణ కమిటి గౌరవాధ్యక్షులు డా.గానుగపెంట హనుమంతరావు, అధ్యక్ష కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు,బద్వేలు గురుమూర్తి,వర్కింగ్ అధ్యక్షుల కె.వి సుబ్బారావు,ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, జె.శ్రీనివాసులు,కె.శివశంకర్, ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ అన్వర్ భాష మీడియా ఇన్చార్జి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదండరామాలయానికి టీటీడీ అనుబంధం రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట కోదండరామాలయానికి టీటీడీ విలీనం రద్దు చేసి స్వతంత్ర బోర్డుగా ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒంటిమిట్ట కోదండరామ గెస్టుహౌస్‌లో మాట్లాడారు. ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని టీటీడీ బోర్డు పరిధిలోకి కాకుండా విజయవాడ, శ్రీశైలం లాగా స్వతంత్ర బోర్డు ఏర్పాటు చేసి అభివృద్ధికి ప్రభుత్వం నేరుగా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీపీఎం నాయకులు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులను పరామర్శించిన శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర- రామాపురం : మండలం హసనాపురం గ్రామంలోని వైఎస్ఆర్ సిపి నాయకులు చలమా రెడ్డి, ఆంజనేయ రెడ్డి, వసంత రామిరెడ్డి లను మంగళవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో పలు అంశాలపై ఆయన చర్చించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు పరిస్థితులు నెలకొన్నాయని ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, సర్పంచ్ వెంకట రెడ్డి,నాగేంద్ర రెడ్డి,కొవ్వూరి అంజనేయులు రెడ్డి,గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,పప్పిరెడ్డి గంగిరెడ్డి,మాజీ కో ఆప్షన్ హజీమ్ బాష, వంగిమల్ల పర్వత రెడ్డి,సుధాకర్, చంద్ర,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలేష కుటుంబానికి అండగా ఉంటాం - వైసిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కోడూరు టౌన్ లోని అంకమ్మనగర్‌కు చెందిన సైకిల్ షాపు యజమాని కాలేష కుటుంబానికి అండగా ఉంటాం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు కాలేష కు భుజం తట్టి భరోసా ఇచ్చారు.తండ్రి మృతి చెందాడని అందోళన చెందవద్దు మీకు మేము అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు.కాలేష తండ్రి ఖాదర్ భాష అనారోగ్యంతో ఆఖస్మీకంగా మృతి చెందారు.మృతి విషయం తెలిసుకున్న రమేష్ బాబు హుటాహుటిన కాలేష నివాసానికి వెళ్లి తండ్రి మృతికి సంతాపం, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

అమ్మభాషకు అందలం..తెలుగు వెలగాలి

రేపు కలమల్లలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగు భాష తీయదనం, తెలుగుజాతి గొప్పదనం, తెలుసుకున్న వారికి తెలుగే ఒక మూలధనం అన్నాడో సినీ కవి. అమృతం కలిపిన అక్షర సంపద..తేనెలొలికే సాహితీ సౌరభం తెలుగుభాష. దేశభాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణరాయలోరు పొగిడినా..ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ఆంగ్లే యులు కొనియాడినా తెలుగు భాషకే చెల్లింది. మాతృభాష వెలుగు మసకబారుతున్న ప్రస్తుత రోజుల్లో తెలుగుకు వెలుగుబాట చూపించేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారు. కొందరు సాహిత్యంతో మెప్పిస్తుంటే మరికొందరు కళలతో కనువిందు చేస్తుంటారు. ఇంకొందరు చారిత్రక అంశాలను జోడించి భాషతో పాటు జాతి ఔన్నత్యాన్ని వెలుగులోకి తెస్తుంటారు. తెలుగు తొలి శాసనం లభించిన మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో గురువారం తెలుగుభాష దినోత్సవం ఘనంగా జరిపేందుకు రంగం సిద్ధమైంది. తెలుగు ఔన్నత్యాన్ని చాటేవిధంగా ఇక్కడ సుమతీశతకం వ్రాసిన బద్దెన, కుమార సంభవం వ్రాసిన నన్నెచోడుడు, వేమన, అన్నమాచార్య, తరిగొండ వెంగమాంబ తదితరులను గుర్తుచేసుకొనే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీకృష్ణదేవరాయల నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

పట్టుకోల్పోతున్న విద్యార్థులు

తెలుగుకు ప్రత్యేక స్థానం ఉంది. కానీ కాలం మారుతున్న కొద్దీ తెలుగుభాష ప్రాధాన్యం తగ్గిపోతోందని భాషా పండితులు, విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థి, స్థంభం, గ్రామస్తులు, శబ్దం, అర్థం వంటి పదాలకు ప్రధానంగా ఒత్తులు, పొల్లులు, పొట్టలో చుక్కలు వంటివి ఎక్కడ ఉంచాలో తెలియని పరిస్థితులు ఉన్నాయి. కాలక్రమంలో ఉపాధి అవకాశాల పేరిట ఇంగ్లీషు మాధ్యమానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో మాతృభాష కనుమరుగు కాకుండా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.

చిట్టిఅన్నవరంలో నేత్రపర్వంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- పెద్దఎత్తున హాజరైన మహిళలు,భక్తులు

విశాలాంధ్ర- మదనపల్లె : శ్రీకృష్ణాష్టమిని పర్వదినాన్ని పురస్కరిం చుకుని సోమవారం సాయంత్రం మదనపల్లి మండలం, స్థానిక చిప్పిలి గ్రామం చిట్టి అన్నవరంలో వెలసిన శ్రీత్రిమూర్త్యాత్మక అనంత లక్ష్మీ సమేత శ్రీసత్య నారాయణ స్వామి దేవాలయం ప్రాంగణం నందు ఘనంగా శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు ఫణితేజ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించి నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కంచేపల్లి అమరనాథ్ మరియు ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ మరియు మదనపల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షుడు అక్కింతల కుమారస్వామిలు తెలిపారు.ఇందులో భాగంగా అనఘాష్టమి వ్రత కార్యక్రమం మరియు శ్రీదత్తాత్రేయ స్వామి వారికి తైలాభిషేకం,అదే విధంగా గోపూజా కార్యక్రమం మరియు గీతా పారాయణం,శ్రీకృష్ణాష్టమి పర్వదిన పూజా కార్య క్రమాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని శ్రీకృష్ణ పరమాత్ముని కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు,ధర్మకర్తలు మునిగోటి శ్రీనివాస శర్మ, విరూపాక్షం దివాకర్ ఆలయ ప్రధాన అర్చకులు ఫణితేజ శర్మ,మహిళా సభ్యురాండ్లు వైద్యం సుబ్బలక్ష్మమ్మ, మునిగోటి ఉమాలక్ష్మీ శర్మ,వైద్యం లలిత రామకృష్ణ శర్మ,వేదాంత సుచిత్ర,ఉప్పెనెల్లి విజయమ్మ,నరస గిరిజమ్మలు పాల్గొన్నారు.

కోమటివాని చెరువుకట్టపై రోడ్లను వన్ వేగా మార్చాలి

టౌన్ అపెక్స్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె పట్టణ నడిబొడ్డున ఉన్న కోమటివాని చెరువుపైన మరియు క్రింది బాగాన ఉన్న రెండు రోడ్లపై వాహనాల రాక పోకలను నియంత్రించి వన్ వేని అమలు చేస్తే కట్టపైన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని టౌన్ అపెక్స్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు సూచించారు. దీనిపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం కట్టపైన మాత్రమే వాహనాలు పోతున్నాయని, అవికూడా చాలా వేగంగా పోతూ వుంటాయని దీనివల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. అంతేకాక కట్టపై ఇరు వైపులా ఉన్న రక్షక పైపులు సక్రమంగా లేకపోవడం వలన ప్రమాదం జరిగితే అటు చెరువులోకిగాని కట్టకిందికిగాని వాహనాలు పడిపోయి ప్రాణ నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కావున అధికారులు స్పందించి కోమటివాని చెరువుపై వన్ వే చేయవలసిందిగా మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు మరియు కార్యవర్గ సభ్యులు కోరారు. అలాగే రోడ్డుకు రెండు వైపులా ఉన్న రక్షక పైపులను పూర్తిస్థాయిలో అమర్చి ప్రమాదాల నుండి కాపాడవలసిందిగా అధికారులను కోరారు.

ఇసుక దంపులు... తుమ్మ కలప....

అక్రమ రవాణా కి కాదేది అనర్హం

విశాలాంధ్ర- రామసముద్రం: ఒకవైపు ఇసుక దంపులు మరోవైపు తుమ్మ కలప అక్రమ రవాణాకు కాదేది అనర్హం అన్నచందంగా మారింది మండలంలోని మూగవాడి కౌండిన్యసమీపంలో ఒకే చోట ఇసుక దంపులు తుమ్మకలప నిల్వచేసి యదేచ్ఛగా విక్రయిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రెవిన్యూ అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

హార్సిలీ హిల్స్‌పై స్టార్ హోటల్

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రముఖ పర్యాటక కేంద్రమైన బి.కొత్తకోట మండలం, హార్సిలీహిల్స్ లో 7స్టార్ హోటల్ నిర్మాణం పనులు చేపట్టడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఒబెరాయ్ కంపెనీ ప్రతినిధులు పలువురు హార్సిలీహిల్స్ లో కట్టబోయే 7స్టార్ హోటల్ నిర్మాణానికి అనువైనస్థలాన్ని ఎంపిక చేయడానికి స్థలపరిశీలన చేపట్టారు. కొండపైన 20 ఎకరాల విస్తీర్ణంలో బొబ్బర హోటల్ నిర్మాణం చేస్తామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

కేంద్ర మంత్రికి నటరాజ నాయక్ వినతి

విశాలాంధ్ర-మదనపల్లి : రాజంపేట పార్లమెంట్ పరిధిలో వెనుక బడిన గిరిజనుల సమగ్రాభి వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతను అందించాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మరియు తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం అవికే నాయక్ తాండా సర్పంచ్ నటరాజ్ నాయక్ కలసి వినతి పత్రాలు అందజేశారు.మంగళవారం అమరావతిలోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలను కలుసుకొని తాండాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.అంతేకాకుండా గడిచిన ఐదు సంవత్సరాల కాలంగా తండాల అభివృద్ధి అటకెక్కడం జరిగిందని, గిరిజనులు అభివృద్ధికి ఎలాంటి నిధులు మంజూరు కాలేదని, ఎస్టి హాస్టల్స్ నందు విద్యార్థులు సమస్యల వలయంలో విద్యను కొనసాగిస్తున్నారని వారికి విన్నవించారు. ఈ నేపథ్యంలో ఎస్టీల సమస్యల పరిష్కారానికి, గిరిజనుల అభివృద్ధికి, గిరిజన గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి, సమస్యలను పరిష్కరించాలన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో గిరిజన తాండాలు అత్యంత వెనుకబడి, దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని, వీటి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే వసతి గృహాల నందు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. గిరిజనుల వెనుకబాటు తనాన్ని గుర్తించి వారి అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.దీనిపై పార్టీ వైపు నుంచి ప్రభుత్వం వైపు నుంచి స్పందన వెలువడిందని హర్షం వ్యక్తం చేశారు.

మహిళను కాటేసిన పాము: పరిస్థితి ఆందోళనకరం

విశాలాంధ్ర -మదనపల్లి : పాము కాటేసి మహిళ పరిస్థితి ఆందోళనకరంగా మారిన సంఘటన మంగళవారం ములకలచెరువు మండలంలో జరిగింది.. బాధితురాలు కుటుంబీకుల కథనం మేరకు మండలంలోని ఎర్రబెల్లికు చెందిన రైతు రవి శేఖర్ రెడ్డి ఊరికి సమీపంలోని తన వ్యవసాయ బోరు వద్ద దుక్కి దునడానికి ట్రాక్టర్ తీసుకుని వెళ్ళాడు. పొలంలో దుక్కి దున్నుతున్న భర్తకు మధ్యాహ్నం భోజనం తీసుకెళ్లిన లలితమ్మ(46) భర్తకు భోజనం పెట్టి పక్కనే కూర్చుని చేయి వెనక్కి సాచడంతో చెత్తలో ఉన్న ఓ పాము చేతిపై కరిసింది. అస్వస్థతకు గురైన భార్యను భర్త వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటుంది.

ఘనంగా జెఎన్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో మంగళవారం అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయ వార్షిక ఆవిర్భావ వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ 2008 ఆగష్టు 18న అనంపురం విశ్వవిద్యాలయం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వారోత్సవ వేడుకలను ఆగస్టు 21 నుండి 28 వరకు జరుపుతున్నారు. వారోత్స వాలను పురస్కరించుకొని నిర్వహించుతున్నారు. పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణ క్రాంతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జివి సుబ్బారెడ్డిలు ప్రారంభించారు. విద్యార్థులకు యూనివర్సిటీ గురించిన అవగాహనను మెరుగు పరిచారు. వివిధ విభాగాధిపతులు వారి పాఠ్యాంశాల ప్రస్తుత ఆవశ్యక తను దృష్టిలో ఉంచుకొని సమగ్ర,సంపూర్ణ జ్ఞానం కొరకు నిపుణులచే ఉపన్యాసాలను నిర్వహించారు. సాంకేతిక విద్యార్థులు సరైన అవగాహనతో సంస్కారవంతమైన విద్యతో దేశ సమగ్రతను, భవిష్య ప్రణాళికలను క్రమ పద్ధతిలో నిర్వహించాలని పేర్కొన్నారు. యువ ఇంజనీర్లు దేశ అభివృద్ధిని ప్రగతి పథంలో నడిపించాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జెఎన్‌టియు అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం తాళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్: స్వాతి సాయి ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్త పూతలు తీయు విధానం గురించి, వెక్టర్ కంట్రోల్, మరియు ఫ్రైడే - డ్రైడే గురించి ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తనమూనాలను సేకరించి పరీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమములో సి. హెచ్. ఓ వెంకటరత్నం, యం. పి. హెచ్. ఈ. ఓ. బాబా ఫక్రుద్దీన్. సూపర్ వైజర్ లు వెంకట లక్ష్మమ్మ, అరుణ దేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్, పాల్గొన్నారు.

డికెటి పట్టాల పంపిణీలో అర్హులకు అన్యాయం

విచారించాలని తహశీల్దార్‌కు టీడీపీ వినతి

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో డికెటి పట్టాల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని, ఈ విషయమై వెంటనే విచారణ చేపట్టాలని కోరుతూ మంగళవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సార్వత్రిక ఎన్నికల ముందు అంటే 6 నెలల ముందు వేంపల్లి మండలంలో డీకేటి పట్టాల కార్యక్రమం చేపట్టారన్నారు. ఇందులో భాగంగా దాదాపు 700 ఎకరాలు డికెటి పట్టాల పంపిణీ చేశారన్నారు. ఇందులో చాలామంది వరకు సాగు చేసుకుంటున్న వారికి కాకుండా వారి సొంత కార్యకర్తలకు భూములు ఉన్నవారికి డీకేటి పట్టాలు పంపిణీ చేశారని, అర్హులు కాని వారికి పట్టాలు పంపిణీ చేయడంతో నిజమైన అర్హులకు మొండిచేయి చూపించడం జరిగిందన్నారు. డీకేటి పట్టాలలో చాలామంది తమ వైసిపి అనుయాయులు అనుచరులకే కట్టబెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మీరు స్పందించి సమగ్ర విచారణ జరిపించి పేదలైన అర్హులకు డి కే టి భూమి పట్టాలు పంపిణీ చేయాల్సిందిగా వారు తహశీల్దార్‌ను కోరామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బోరేడ్డి జగన్నాథరెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల బక్షు,మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఇలియాస్, ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్,భాస్కర్‌జి డాక్టర్ కరి ముల్లా ,వేంపల్లి టిడిపి యూత్ యాసిన్ గంగాధర్ రెడ్డిలు ఉన్నారు.

అట్టహాసంగా అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణంలోని వైసీపీ అధినేత జగన్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో దాదాపు 80 మంది అనాథవృద్ధులకు, వికలాంగుల కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్,వ్యక్తిగత కార్యదర్శి రాఘవ రెడ్డి గార్ల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వీరా రెడ్డి, రంగాపురం మధు, చంద్రమౌళి, బలిజ సంఘం చైన్ ప్రసాద్, బాబయ్య, దేవాలయ చైర్మన్ బాటరీ ప్రసాద్ ,నూరుల్ల,కోళ్ల భాస్కర్,రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ చంద్రమౌళి, హేమలత,మెకానిక్ శేఖర్, వికలాంగుల నెట్వర్క్ రఘునాథ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, కనక గంగాధర్, కృష్ణమూర్తి, జస్వంత్ రెడ్డి సంపత్,శ్రీరాములు,తదితర నాయకులు పాల్గొన్నారు

రాజీవ్ రైతు బజార్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లిలోని రాజీవ్ రైతుబజార్ని సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ రైతు బజార్ కు సంబంధించిన వివిధ అంశాలను మార్కెటింగ్ శాఖ ఏడిని అడిగి తెలుసుకున్నారు. రైతు బజారుకు రావాలనుకునే వినియోగదారులు సరైన దారి లేక పోవడంతో ఇబ్బందులను పడుతున్నారని సంయుక్త కలెక్టర్ కు ఏడీ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్ మరియు ఏడి మార్కెటింగ్ రైతు బజార్ లో విక్రయించే పూలు పళ్ళు మరియు ఇతర వ్యాపారస్తులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతు బజారుకు వెళ్లే దారిని పునరుద్ధరించడానికి 25వేల రూపాయల వరకు తాను ఇవ్వగలుగుతానని అంతకంటే ఎక్కువైతే వివిధ మార్గాల ద్వారా బడ్జెట్ను సమకూర్చి పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, మదనపల్లి తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మరియు జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడి త్యాగరాజు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించే ప్రసక్తేలేదు: సీఐ

విశాలాంధ్ర-పులివెందుల: అసాంఘిక కార్యకపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తేలేదని సీఐ జీవన్ గంగానాథ్‌బాబు తేల్చిచెప్పారు. పులివెందుల పట్టణంలో సోమవారం పేకాట స్థావరాలపై దాడులు చేసి వారిని అరెస్టు చేసిన నేపధ్యంలో పోలీస్‌శాఖ సంఘ విద్రోహుల పట్ల చట్టపరమైన చర్యలకు ఉపక్రమించింది. ఈ క్రమంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో మట్కా, గ్యాంబ్లింగ్, విద్యార్థినులు మరియు మహిళల పై అసభ్యంగా ప్రవర్తించే వారిపై అదేవిధంగా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సీఐడి విచారణతో మదనపల్లెలో నెలకొన్న ఉత్కంఠత

ఫైల్ దగ్ధం కేసులో రెండవ రోజు కొనసాగిన విచారణ

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె సబ్ కలెక్టరేట్లో ఫైళ్ల దగ్ధం కేసును సీఐడీ అధికారులు సోమవారం రాత్రి నుంచి తిరగతోడుతున్నారు. మంగళవారం మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో సీఐడీ డీఎస్పీ వేణుగోపాల్, ఎస్ఐ వెంకట రమణ రెండవ రోజు విచారణ కొన సాగించారు. సబ్ కలెక్టరేట్ సిబ్బందిని ఒక్కొక్కరినే పిలిచి విచారిస్తున్నారు. ఘటన జరిగిన చోట వారి నుంచి వివరాలు సేకరించి రాత మూలకంగా స్టేట్మెంట్లు తీసుకుంటున్నారు. నిన్న రాత్రి సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అడ్మిన్ మరియు అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, సిఐడి డిఎస్పి వేణుగోపాల్, మదనపల్లె డిఎస్పి కొండయ్య నాయుడు లు సబ్ కలెక్టరేట్లో దగ్ధమైన రికార్డులను పరిశీలించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఫైళ్ల దగ్ధం కేసును సిఐడి అధికారులు పక్కింటి రంగంలోకి దిగి లోతుగా విచారణ సాగిస్తుండడంతో నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇప్పటికే కొందరి అధికారులను అదుపులోకి తీసుకోగా ఈ కేసులో ప్రమేయమున్న మరికొందరి నీ అదుపులోకి తీసుకుని విచారించే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఫైళ్ల దగ్ధం కేసులో ఇప్పటివరకు 8 మంది పై కేసులు నమోదు కాగా ఎవరిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం కొసమెరుపు. అసలు నేరస్తులు ఎవరన్నా దానిపైన సిఐడి అధికారులు దృష్టి సారించి మీడియాకు కూడా సమాచారం బయటకు పక్కనేయకుండా జాగ్రత్తలు పడుతున్నారు. ఫైళ్ల దగ్ధం వెనుక సూత్రధారులు పాత్రధారులు ఎవరన్నది సిఐడి అధికారులు నెగ్గ తేలుస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

ప్రజా సమస్యల పరిష్కర వేదికే ప్రజా దర్బార్

పీలేరు ఎమ్మెల్యే కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర- పీలేరు :- మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల దగ్గర నుండి వినతులను తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రజాదర్బార్ లో ఇచ్చే ప్రతి అర్జీపై సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యే లు తక్షణమే పరిష్కరించేందుకు ఆయా శాఖలకు పంపించడమే కాకుండా ఆ సమస్యలను పరిష్కార దిశగా టీడీపీ ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు.

మంత్రివర్గ సమావేశంలో వసతి గృహాలపై చర్చ జరపాలి:ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 28వ తారీఖున జరగబోయే మంత్రివర్గ సమావేశంలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై వసతి గృహాలకు శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా వసతి గృహాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 26 జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్ల వద్ద హాస్టల్ విద్యార్థులతో రిలే నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఉన్న కలెక్టరేట్ వద్ద హాస్టల్ విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వసతి గృహాల సందర్శన కార్యక్రమం నిర్వహించి అక్కడ ఉన్నటువంటి సమస్యలన్నీ తెలుసుకొని ఆ సమస్యలన్నీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల కేజీబీవీ జిల్లా అధికారులకు జాబితా తయారు చేసి ఇచ్చి దాదాపుగా నెల రోజులు గడుస్తున్నా కూడా వసతి గృహాల్లో ఉన్నటువంటి విద్యార్థులను దృష్టిలో పెట్టుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తూ ఉండడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావు, మాజీ ఏఎస్ఎఫ్ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ ప్రశాంత్, బాలసుబ్రమణ్యం, వినయ్, పట్టణ నాయకులు కార్తీక్, వాసు, హాస్టల్ విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు

కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ కృష్ణ ఆలయం నందు శ్రీ కృష్ణాలయ యాదవ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో వైఎస్ఆర్‌సిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సాదారంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు.

దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో మంగళవారం నాడు దివ్యాంగులకు నూతన దుస్తులు "అయిమన్" చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ కార్యదర్శి ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ అయిమన్ 4వ జన్మదినం సంధర్భంగా పట్టణంలోని నిరుపేదలైన దివ్యాంగులకు నూతన దుస్తులు పంపిణీ ఆనందకరమైన విషయం అని, ఆ కుటుంబానికి, వారి కుటుంబ సభ్యులకు దేవుడ చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు, సుబ్బరాయుడు, కొండమ్మ, యదార్థుడు, డిస్కో రమణ, మెప్మా సీఈఓ విమల పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవస్థానం చైర్మెన్‌గా రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పెన్నానది తీరానా ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానం చైర్మెన్‌గా కొవ్వూరు రమేష్ రెడ్డిని ఎన్నుకున్నారు. అయ్యప్ప సేవా సంఘం సర్వసభ్యసమావేశము జరిగింది. గతంలో పనిచేసిన నామ రమేష్ బాబు అనారోగ్య కారణాల రిత్యా చైర్మెన్ పదవికి రాజీనామా చేశారు. ఆ స్థానంలో కొవ్వూరు రమేష్ రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీరాం వెంకటనారాయణ, కార్యదర్శిగా నటకల కిషోర్, బచ్చు నందకిశోర్, సంయుక్త కార్యదర్శిగా నిచ్చెనమెట్ల సుధీర్‌కుమార్, కోశాధికారిగా టంగుటూరు వినోద్‌కుమార్‌లను, గౌరవ అధ్యక్షులుగా రమేష్‌బాబును ఎన్నుకున్నారు.

భూ బాధితుల సదస్సును జయప్రదం చేయండి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలు జరిగాయని, రెవెన్యూ అధికారుల చేతివాటం కారణంగా పలువురు భూములను కోల్పోయి గగ్గోలు పెడుతున్నారని , రాజకీయ నాయకుల భూదాహానికి బలైన వారికి సిపిఐ అండగా నిలుస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. పీలేరు పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భూ బాధితులకు వారి భూమిని వెంటనే స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన విజయవాడలో నిర్వహించే భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాజకీయ నాయకుల భూదాహానికి ఎంతోమంది పేదలు బలి అయ్యారని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 28వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సుకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి బాధితులు హాజరు కావాలన్నారు.

హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలన మండలి మరియు కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్-2024 అవగాహన కార్యక్రమంను మహిళా స్త్రీ శక్తి భవన్‌లో ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్స్, కమ్యూనిటి రీసోర్స్ పర్సన్స్, మరియు ఆఫీస్ బేరర్లతో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కెజియా జాస్మిన్ పాల్గొన్నారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్‌కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీ మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలల పాటు క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమిటీ ఆర్గనైజర్లు విమల గారు, వాణి శ్రీ, నాగలక్ష్మి, శ్రీదేవి, హేమలత, సీఈఆర్‌డీఎస్ పీయూ, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది వంశీ, భాగ్య, ఉమా మహేశ్వరి, సునీత పాల్గొన్నారు.

పీలేరు నియోజకవర్గ అపుస్మా అధ్యక్షులుగా

శివకుమార్ రెడ్డి నియామకం

విశాలాంధ్ర- పీలేరు : రాష్ట్ర అపుస్మా ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్స్, అసోసియేషన్ ఆధ్వర్యంలోమరియు అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యుల ఆదేశాను సారం,పీలేరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని కలికిరిలో నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా కలికిరికి చెందిన ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వై, ఆదినారాయణ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని,పీలేరు నియోజకవర్గ అధ్యక్షులుగా శ్రీ గ్యాన్ విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ వి, శివకుమార్ రెడ్డి ఎన్నుకోగా,వైస్ ప్రెసిడెంట్ గా ఎస్, వెంకటరమణ, కార్యదర్శిగా పి, సురేంద్రబాబు ట్రెజరర్‌గా పి నాగరాజు ఈసీ మెంబర్లుగా ఆర్ రఘునాథరెడ్డి కోమల్ కుమార్ ఏ, భార్గవి ఏ సదానంద రెడ్డి చీఫ్ అడ్వైజర్ గా వివిఎస్ఎన్ మాధవి, కాకతీయ పాఠశాల రమణారెడ్డి ఎన్నుకోవడం జరిగిందని, తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా, రఘునాథ్ రెడ్డి విశ్వనాథరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మంద వెంకట రమణారెడ్డి, జనార్దన్, రెడ్డి భాష, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

29న మృత్యుంజయ హోమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం(శివాలయం)లో 29వ తేదిన గురువారం ఆరుద్ర నక్షత్రం కనుక మృత్యుంజయ హోమము ఉదయం 7:00గంటలకు జరుగుతుంద ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ, చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంచార్జ్ విసి కృష్ణారెడ్డిని తొలగించాలి

ఎమ్ఎల్సి రామ గోపాల్ రెడ్డికి ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : అవినీతి అక్రమాలకు లైంగిక వేధింపులకు పాల్పడిన వైవియూ ఇన్చార్జి విసి కె.కృష్ణారెడ్డిని తొలగించాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు కె శివశంకర్ లు కోరారు మంగళవారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె కృష్ణారెడ్డి గతంలో వైసీపీకి విధేయుడుగా ఉంటూ విశ్వవిద్యాలయం రిజిస్టార్, ప్రిన్సిపాల్ ఉండి అనేక అవినీతి అక్రమాలకు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని విశ్వవిద్యాలయాల ప్రతిష్ట దిగజార్చారన్నారు. కృష్ణ విశ్వవిద్యాలయంలో రిజిస్టార్గా ఉన్నప్పుడు ఆయనపై అవినీతి అక్రమాలు లైంగిక వేధింపులపై అవినీతి నిరోధక శాఖ విచారణ కూడా చేపట్టిందన్నారు. వైవియు ప్రిన్సిపాల్గా ఉన్నప్పుడు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు కాల్ రికార్డులు కూడా బయటపడ్డాయన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం తీసుకున్న సమాచారం లైంగిక వేధింపులకు పాల్పడిన కారణంగా ప్రిన్సిపాల్గా తొలగించినట్టు వైవియూ అధికారులు చెప్పారన్నారు. గత ప్రభుత్వం లో విశ్వవిద్యాలయాలలో అవినీతి అక్రమాలు అనైతిక కార్యకలాపాలు విచ్చలవిడిగా జరిగాయన్నారు. గత ప్రభుత్వం అతనిని వదిలేసిందని మళ్లీ అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఇలాంటి అనైతికులకు ఉన్నత పదవులు కట్టబెట్టవద్దని వారు విన్నవించారు. ప్రభుత్వం వెంటనే కృష్ణారెడ్డిని ఇన్చార్జిగా తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిరానందన్ తదితరులు పాల్గొన్నారు.

కల్పనాల చెరువులో వర్షంకోసం పూజలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని కల్పనాల చెరువు గ్రామంలో మంగళవారం వర్షాలు పడాలంటూ గుంటి తిమ్మన్న స్వామికి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తిమ్మన్న స్వామితో పాటు విష్ణుమూర్తి దేవుళ్లకు. పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు తమ ఊరి దేవునిగా పిలుచుకొని గుంటి చిమ్మన్నకు పూజలు నిర్వహించి వర్షాలు పడాలంటూ మొక్కలు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది ఈలాంటి కార్యక్రమాలు చేయడం ఈ ఊరి ఆనవాయితీ గ్రామస్తులు అన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన దృశ్య గుంటి తిమ్మన్న స్వామికి ముక్కులు తీర్చుకున్నారు. వర్షాలు పడతాయని నమ్మకంతో ఇలాంటి కార్య క్రమాలు చేయడం ఆనవాయితీగా వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు.

తెలుగు భాషా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

రేపు కలమల్లలో తెలుగు బాషా దినోత్సవ జిల్లాస్థాయి వేడుకలు :కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో తొలి తెలుగు శాసనాలు అభ్యమైన కలమల్ల గ్రామంలో అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించున్న తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఎలాంటి కొరత లేకుండా జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కడప కలక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. ఈ నెల 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రగుంట్ల మండలం కలమల గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన తెలుగుభాషా దినోత్సవ వేడుకల నిర్వహిణా ఏర్పాట్లపై.. జేసీ అదితి సింగ్, డిఎఫ్ఓ సందీప్ రెడ్డిలతోకలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు అందించి... వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.. ఈనెల 29వ తేదీన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. కలమల్ల గ్రామంలోని శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల ప్రాంగణంలో లభ్యమైన తొలి తెలుగు శాసనాలను.. ప్రాచీన తెలుగు భాషా వారసత్వ సంపదగా, తెలుగు జాతి ఔన్నత్యాన్ని నలుదిశలా వ్యాప్తిపజేసే ఉద్దేశ్యంతో అదే ప్రాంతంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రాంగం అత్యంత ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవ నిర్వహణ ఏర్పాట్ల బాధ్యతలను సంబందిత కమిటీ సభ్యులైన విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఎండోమెంట్స్ శాఖలకు అప్పజెప్పడంతో పాటు ఇంటాక్ సంస్థ ప్రతునిధులను సభ్యులుగా వారి సహకారం తీసుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా.. ఈనెల 29వ తేదీన సంస్కృతిక కార్యక్రమాలు, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలిపే విధంగా, కడపలో తెలుగు భాషకు సేవ చేసి మన ముందు లేనివారిని స్మరించుకుంటూ, మన మధ్య ఉన్నవారిని సత్కరిస్తూ.. వివిధ సాంస్కృతిక, సంస్మరణ కార్యక్రమాలతో జిల్లాలో తెలుగు వైభవాన్ని ఎలుగెత్తి చలేల తెలుగు భాషా ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం తెలుగు భాష ఔన్నత్యంపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల వక్తృత్వ, వ్యాసరచన తదితర పోటీలను పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించి గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈవో అనురాధ, జడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, ఆర్కియాలజీ ఎడి శివకుమార్, టూరిజం జిల్లా అధికారి రామ్ కుమార్, ఇంటాక్ సభ్యులు చిన్నప్ప రెడ్డి, మహబూబ్ బాషా, తెలుగు ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేరు శనగ పంటలో అధిక దిగుబడులకు జిప్సం తప్పనిసరి

విశాలాంధ్ర -ముద్దనూరు : మండలంలోని పెనికలపాడు గ్రామంలో పంట నమోదు జరిగే కార్యక్రమంను ఎడి ఏ. వి.వెంకట సుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డితో కలసి పంట నమోదు ను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎడి ఏ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు బాధ్యతగా చేయించుకోవాలని కోరారు.సాగు చేసిన ప్రతి రైతు పొలాన్ని,పరిశీలించి సిబ్బంది పంట నమోదు చేస్తున్నారని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలం ఇప్పటివరకు 2858 ఎకరాల్లో సిబ్బంది ఉద్యాన, వ్యవసాయ పంటలను పంట నమోదు చేసినట్లు తెలిపారు.పంట నమోదు చేయించుకోవడం ప్రతి రైతు బాధ్యతగా భావించాలి అని తెలిపారు. తదుపరి కొర్ర పంటను, వేరు శనగ పంటను పరిశీలించి రైతులకు తగు సలహాలు, సూచనలు అందించినట్లు తెలిపారు. వేరు శనగ పంట లో ఇనుప ధాతువు లోపం కనిపిస్తుంది అని తెలిపారు.దీని నివారణకు గాను అన్న బేధి, నిమ్మ ఉప్పు కలిపి పిచికారీ చేసుకోవాలని కోరారు.అలాగే వేరుశనగ పూత దశలో, ఊడలు దిగే సమయంలో ఎకరానికి 5 బస్తాలు జిప్సం తేమ ఉన్న సమయంలో చల్లితే కాయ నాణ్యత మరియు నూనె శాతం పెరిగి, అధిక దిగుబడి వస్తుంది అని తెలిపారు.ప్రతి రైతు జిప్సం వేసుకుంటే మంచి దిగుబడులు వస్థాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కె.ఇంచార్జి యమ్.పవన్ కుమార్ , గ్రామ రైతులు కేశవ రెడ్డి,నారాయణరెడ్డి, రమేష్ రెడ్డి,సుమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోష్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర -కడప : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని డి.ఎం.అండ్ హెచ్.వో. చాంబర్లో డాక్టర్ కే. నాగరాజు డీఎంఅండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో జాతీయ అంధత్వ నివారణ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు అనే పోస్టర్లను స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారి ద్వారా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఈనెల25 నుండి సెప్టెంబరు 8 వరకు నిర్వహించనున్నారు. నేత్రదానంతో ఈ అందాల లోకాన్ని చూపిద్దాం అని, తద్వారా మనిషి మరణం తర్వాత కూడా జీవించే నేత్రదానాన్ని ప్రోత్సహిద్దామని స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఉపాధ్యక్షులు అనూష తెలియజేశారు. డాక్టర్ కే.నాగరాజు డి.ఎం.అండ్ హెచ్.ఓ.మాట్లాడుతూ ప్రస్తు తం సమాజంలో ఎంతోమంది ఎన్నో విధాలుగా చూపు కోల్పోయి అందత్వంతో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక నేత్రదానం కోసం ఎదురు చూస్తూ ఉన్నారన్నారు. అలాంటివారికి వెలుగు ప్రసాదించాలంటే కేవలం నేత్రదానంతో మాత్రమే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషణ్ రెడ్డి డి.పి. ఎం.ఓ., డాక్టర్ వెంకట చంద్రారెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ రమేష్ ఆర్.బి.ఎస్.కే, శ్రీదేవి ఏ.వో., మనోరమ డి.ఎం.ఓ., వెంకట్ రెడ్డి ఏ.యం.ఓ., డెమో సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. నేత్రాలను దానం చేయాలనుకునే వారు 9966509364,7093204537 నెంబర్లను సంప్రదించవలెను.

దళితుల స్మశాన వాటిక కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి - సిపిఐ

విశాలాంధ్ర-రామాపురం : బండపల్లి గ్రామ పరిధిలోని స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ గత 100 సంవత్సరాల క్రితమే చని పోయిన దళితులను సర్వేనెంబర్ 307/1 గల 90 సెంట్లు భూమిలో పూడ్చుకునేవారన్నారు. ఈ మధ్యకాలంలో పులివెందుల ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు దళితుల స్మశాన వాటికితో సహా మొత్తం భూమిని కొనుగోలు చేశామని బెదిరిస్తున్నారని వాపోయారు. ఈ దళితుల స్మశాన వాటికను కబ్జా చేసి రెవెన్యూ రికార్డర్లో మార్చుకునేందుకు సహకరించిన అధికారులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి విధుల నుంచి పూర్తిగా తొలగించాలన్నారు. అలాగే దళితుల స్మశాన వాటిక ఉన్న స్థలాన్ని వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సురేంద్ర దళితులు పాల్గొన్నారు.

మండల ప్రజల అభివృధే లక్ష్యం..టిడిపి రాజంపేట ఇంచార్జ్ సుగవాసి

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రానికి విశాలమైన రోడ్లను ఏర్పాటు చేసుకోవడం వల్ల పొలాలకు స్థలాలకు విలువ పెరుగుతుందని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగువాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,చెన్నంశెట్టిపల్లి గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మంగళవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలోని పొలాల రైతులు తమకు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే స్పందించి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల అభివృద్ధి నా ధ్యేయమని రైతులందరూ మంచి నిర్ణయం తీసుకున్నారని పార్టీలకతీతంగా మండల అభివృద్ధి జరగాలని కోరారు. అగ్రహారం ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా పీలేరు రహదారి నుండి భైరవగుట్ట రాజంపేట రోడ్డుకు 60 అడుగుల విస్తీర్ణంతో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మూడే రాజమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రపరెడ్డి శివరామిరెడ్డి, రాజకుమార్ రాజు, వెంకటేశ్వర్లు నాయుడు, శివకుమార్ నాయుడు, చెన్నంశెట్టి వెంకటరమణ,తోట రవీంద్ర పసుపులేటి నాగేశ్వర, ఎల్.వి రమణ, బెల్లాల రమణ,ఆనంద నాయక్, కుర్రా నాయక్,చిట్టెం రామచంద్ర,ఆకుల శివకుమార్,మేకల మహబూబ్ బాష,నాగయ్య, జనసేన నాయకులు వీర మహిళ రెడ్డి రాణి,శ్రీనివాసులు,బిజెపి మండల అధ్యక్షులు నాగరాజ, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.